



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం
13 ఏప్రిల్ 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-




## రూ.వేల కోట్ల అవినీతిలో సీఎం కుటుంబం

- సింగరేణి కాంట్రాక్టుల్లో సెట్ విజిట్ పేరుతో దోచుకుంటున్నారు
- మంచిర్యాల జిల్లా పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్
- సీఎం, ఆయన బావమరిదిపై సిట్ విచారణ చేయించాలని డిమాండ్
- 'క్యాతనపల్లి'లో ప్రజాస్వామ్యాన్ని గెలిపించారని వ్యాఖ్య

మంచిర్యాల: 'కాంగ్రెస్ ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కటే స్కీం దోచుకో దాచుకో నడుస్తోంది.. ముఖ్యమంత్రి సకుటుంబ సపరివార సమేతంగా దోచుకుంటున్నారు'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచిర్యాల పార్టీ కార్యాలయంలో కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు.

- మిగతా 2వ పేజీలో

# హోర్ముజ్‌ను దిగ్బంధించండి



- శతాబ్దాలుగా ఆ జలసంధితో అనుబంధం
- మేలైన గుర్రాలు, ఎండుఫలాల దిగుమతి
- ఆముక్తమాల్యదలో ప్రత్యేకంగా ప్రస్తావించిన శ్రీకృష్ణదేవరాయలు
- శ్రీనాథుడి హరవిలాసంలోనూ హురుమాంజి ప్రస్తావన
- వందల ఏళ్లుగా ఇరాన్‌తో ౧ సాంస్కృతిక అనుబంధం

హైదరాబాద్: హోర్ముజ్ జలసంధి. అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ యుద్ధం కారణంగా ప్రపంచాన్ని చమురు సంక్షోభంలోకి నెట్టిన ఈ జలసంధి ఒకప్పుడు ఇదే ప్రపంచానికి నాగరికతను పరిచయం చేసింది. వ్యాపార, వాణిజ్య కార్యకలాపాల రవాణాకు కేంద్రబిందువుగా నిలిచింది. ప్రత్యేకించి మన దక్షిణాది రాష్ట్రాలకు సాంస్కృతిక వారధిగా కొనసాగింది. కాకతీయులు, రాయల కాలంలో విశేష ప్రాచుర్యంలో ఉంది. వందల ఏళ్ల క్రితమే ఈ

2లో

## బీసీ హక్కుల కోసం మంగళగిరిలో మహా పోరాటం..

- రామచంద్ర యాదవ్ ఆమరణ దీక్ష
- మంగళగిరిలో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభం
- బీసీ హక్కుల కోసం రామచంద్ర యాదవ్ పోరాటం
- జాతీయ స్థాయి నేతల మద్దతు వెల్లువ
- ఐదు డిమాండ్లపై ప్రభుత్వ స్పందన కోరుతూ నిరసన




2లో

## 10 ఏళ్లకే కెరీర్, 16 ఏళ్లకే పెళ్లి..

- ఆశాభోస్లే జీవితం అంత ఈజీ కాదు..
- ఆశాభోస్లే అస్తమయం..
- భారత సంగీతానికి తీరని లోటు..
- 10 ఏళ్లకే కెరీర్, 16 ఏళ్లకే పెళ్లి..
- ఆశా జీవితంలో అనేక ఎత్తుపల్లాలు..

2లో





## సిద్దిపేట రైతులకు 'గడ్డి'తోనే గల్లా నిండా డబ్బు..

- సిద్దిపేటకు బయో గ్యాస్ ప్లాంట్
- రైతులకు అదనపు ఆదాయం
- ఇంధన దిగుమతులపై తగ్గింపు లక్ష్యం
- పెట్టుబడులకు కొత్త అవకాశాలు

తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా దేశంలోనే మొదటి స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నర్మెట్టలో బయో గ్యాస్ ప్లాంట్ శంకుస్థాపన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2047 ఆర్థిక



## తుక్డే గ్యాంగ్‌కు మద్దతా?

- ఈశాన్య రాష్ట్రాలను దేశం నుంచి వేరు చేసే కుట్రలకు తృణమూల్ దన్ను
- సిలిగురి ఎన్నికల ప్రచారంలో మోదీ

సిలిగురి: "ఈశాన్య రాష్ట్రాలను దేశంలోని మిగతా భూభాగం నుండి వేరు చేయడానికి కుట్రలు జరుగుతున్నాయి. వ్యూహాత్మక సిలిగురి కారిడార్ (చికెన్ నెక్)ను తెంచేస్తామని తుక్డేతుక్డే గ్యాంగ్ బెదిరించింది. బుజ్జగింపు రాజకీయాలనే నమ్ముకుంటున్న తృణమూల్ కాంగ్రెస్ పార్టీ ఈ తుక్డే గ్యాంగ్‌కు గల్లీ నుంచి ఢిల్లీ దాకా మద్దతిచ్చింది. ఇదే ఆ పార్టీ అసలు రంగు" అంటూ ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర

- మిగతా 2వ పేజీలో

## వ్యతిరేక పార్టీలకు చెక్ పెట్టనున్న మోదీ

- మహిళా బిల్లుతోపాటే పార్లమెంటు ముందుకు
- తెలంగాణలో జమిలి, మహిళా రిజర్వేషన్,
- నియోజకవర్గాల పెంపు ఒకేసారి అమలు

2లో



# దివ్య జన్మదినం... అనాధ ఆశ్రమంలో అల్పాహారం

### అన్నం పరబ్రహ్మ స్వరూపం -- కపిల్ కుమార్ అగర్వాల్





వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురంలో దివ్య పుట్టినరోజును పురస్కరించుకుని కృష్ణ గోపాల్ సేవా సమితి అనాథాశ్రమంలో అల్పాహార విందును ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటే ఆహారమే సాక్షాత్తు దేవుడు అని అర్థం అన్నారు. ప్రతి జీవి పుట్టుక, మనుగడకు ఆహారం మూలమని తెలిపారు. నీరు, గాలి లేకపోయినా కొంతకాలం ఉండగలనేమో కానీ ఆహారం లేకపోతే జీవించడం అసాధ్యమని అన్నారు. అన్నం వండడానికి కావలసిన పంచభూతాలు "భూమి" నీరు" అగ్ని "వాయువు" ఆకాశం" బ్రహ్మ స్వరూపాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్‌తో పాటు, సంయుక్త కార్యదర్శి మనోజ్ గుప్తా, ఇతర సభ్యులు సిద్ధార్థ్ పాల్చం, సునీల్ దరాడే, ఎం. స్వామి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నే అరవింద్ గుండెపోటుతో మృతి

### బాల్యం నుంచి బాబాయ్ అడుగుజాడల్లో తెలంగాణ ఉద్యమ బాటలో నడిచిన కర్నే అరవింద్.!

### పార్టీ అంటే ప్రాణం.. పార్టీ అధినేతలంటే వీరాభిమానం.. పార్టీ కార్యక్రమాలకు ప్రాణం పోసే యువ నేత.!

### బిఆర్ఎస్ పార్టీ సభ తెలంగాణ గడ్డపై ఉన్న... ఢిల్లీలో కోటలో ఉన్న కర్నే అరవింద్ అక్కడే ప్రత్యక్షం. !

### వీర పట్నం వీరుడికి అంతిమ వీడ్కోలు పలికిన పలు పార్టీల నాయకులు- బంధుమిత్రులు



ఇబ్రహీంపట్నం వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపురం లో పుట్టిన కర్నే అరవింద్ తాను పసిప్రాయంలోనే తన బాబాయ్ తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ తొలి టిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ప్రభుత్వ విప్ కర్నే ప్రభాకర్ అడుగుజాడల్లో నడుస్తూ వారిని బాల్యంలోనే ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ఉద్యమంలో తన బాబాయ్ ఏర్పాటు చేసే ధూంధాం సభలకు హాజరవుతూ ఆనాడే



అనేక కార్యక్రమాల్లో పాల్గొంటూ తెలంగాణ ఉద్యమ పాటలు పాడుతూ చిన్నతనంలోనే తెలంగాణ ఉద్యమంలో పాల్గొంటూ వీర పట్నంలో టిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ అంచలంచెలుగా ఎదిగి బిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధిగా, సోషల్ మీడియాలో తనకంటూ ఒక స్థానాన్ని సంపాదించుకొని, టీవీ డెబిట్ లో పార్టీ కోసం వాదనలు చేస్తూ, పార్టీ పరువు నిలబెడుతూ ఎన్నో కార్యక్రమాలు చేస్తూ, ఎన్నో సందర్భాల్లో కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లను కలుస్తూ, బిఆర్ఎస్ పార్టీలో గుర్తింపు పొందిన యువనేత కర్నే అరవింద్

### బిఆర్ఎస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కర్నే అరవింద్ ఆకస్మిక మరణం తీవ్ర విషాదకరం

కర్నే అరవింద్ తన బావమర్ది పెండ్లి కోసం పార్టీ నాయకులకు శుభలేఖలను అందిస్తూ, మిత్రులకు వాట్స్అప్ ద్వారా శుభలేఖను పంపిస్తూ ఎంతో ఉత్సాహంగా ఉన్న కర్నే అరవింద్ అకస్మితక మృతి బాధాకరమని పలు పార్టీల నాయకులు తెలిపారు, కర్నే అరవింద్ నివాసానికి వెళ్లి వారి తండ్రి కర్నే భాస్కర్ కుటుంబ సభ్యులను ఓదార్చే, కర్నే అరవింద్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర





నాయకులు మంచిరెడ్డి ప్రశాంత్ కుమార్ రెడ్డి (బంటి) భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు ఇన్చార్జి క్యామ మల్లేష్, సంస్థాన్ నారాయణపురం మాజీ సర్పంచ్ సికిలమెట్ల శ్రీహరి,ఇబ్రహీం మున్సిపల్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి,ఆదిభట్ల మున్సిపల్ మాజీ చైర్మన్ కొత్త ఆర్థిక ప్రవీణ్ గౌడ్, తెలంగాణ ఉద్యమకారుల జగన్, దబ్బికార్ శ్రీనివాస్, జలముని రవీందర్, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ అధ్యక్షులు సురేమోని సత్యనారాయణ, తదితరులు కర్నే అరవింద్ అంతిమయాత్రలో పాల్గొన్నారు

# ఇంటర్ ఫలితాల్లో శ్రీ వాగ్దేవి విద్యార్థుల ప్రభంజనం







బాలాపూర్, వార్త మిర్రర్ మహేశ్వరం నియోజకవర్గం లోని బాలాపూర్ రోడ్ లో శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు ఏవైనా ఫలితాలలో మాకు మేమే సాటి మాకు ఎవరు లేరు పోటీ మేమే అశీ. 1 అనే విధంగా మరోసారి మార్కుల సునామి సృష్టించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో MPC గ్రూప్ లో వీ.ధరణి 468/470 మరియు ఈ.మేఘన, ఎన్. కృపాలిని, ఎచ్. రిషిక, ఎన్. అంకిత, కే. మానస, ఏ. చరణ్ 470 కి గాను 467 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో వరసగా ప్రథమ, ద్వితీయ స్థాయిలో నిలిచారు. అదేవిదంగా జి. అక్షయ, వి. సిరి చందన 470 మార్కులకు 466 మార్కులు సాధించి స్టేట్ 3rd టాపర్ గా నిలిచారు. మరియు బి. ఆశిని, మునవర్ సుల్తాని 470 కి 465 మార్కులు సాధించి స్టేట్ 4త్ టాపర్ గా నిలిచారు. మరియు 470 మార్కులకు 460 మార్కుల పైగా 30 మంది విదర్థులు సాధించారు. అంతే కాకుండా Bipc లో ఎన్. అశ్విత 440 మార్కులకు గాను 437 మార్కులు సాధించి స్టేట్ 2nd టాపర్ గా నిలించింది. మరియు పి. సాయి వర్ష 440 కి 434 మార్కులు సాధించి స్టేట్ 4th టాపర్ గా నిలిచింది అదేవిదంగా 440 మార్కులకి 430 మార్కుల పైగా 6 మంది విద్యార్థులు సాధించడం జరిగింది. అదేవిదంగా, వీజుజ గ్రూప్ లో పి. పవన ప్రవళి 500 మార్కులకు గాను 480 మార్కులు మరియు జజుజ గ్రూప్ లో వి. ప్రశాంతి 500 మార్కులకు 483 మార్కులు సాధించి స్టేట్ టాపర్స్ గా నిలిచారు. మరియు ంతీ.ఐత్వతీ లో వీూజ గ్రూప్ లో ఎం. కార్తిక్ 1000 మార్కులకు గాను 990 మార్కులు మరియు దీఅజూఆ గ్రూప్ లో బి. ప్రణతి 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించి స్టేట్ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థిని విద్యార్థిలను మరియు విద్యార్థుల తల్లీ తండ్రులను కళాశాల చైర్మన్ శ్రీ సిద్ధాల భీరప్ప గారు, వైస్ చైర్మన్ శ్రీ శ్రీనివాస్ రెడ్డి గారు, డైరెక్టర్లు శ్రీ పోలోజ్ రవి కుమార్ గారు, శ్రీ తిపర్తి నరసింహ రెడ్డి గారు అభినందించడం జరిగింది. అదే విధంగా విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించడానికి ఎంతో కృషి చేసిన టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బందిని అభినందించి ప్రత్యేక ధన్యవాదములు తెలుపడం జరిగింది.

# సిద్దిపేట రైతులకు 'గడ్డి'తోనే గల్లా నిండా డబ్బు..

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలను అందుకునే దిశగా అహర్నిశలు కృషి చేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం చేపట్టిన కొన్ని మంచి పథకాలను కూడా ముందుకు తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం మన దేశానికి అవసరమైన ఇంధనంలో 65 శాతం ఇతర దేశాల నుండి దిగుమతి అవుతోందని, అంతర్జాతీయ యుద్ధాల వల్ల క్రూడాయిల్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో కాలుష్య రహితమైన బయో గ్యాస్ ఫ్యాక్టరీలు ఎంతో అవసరమని, డిసెంబర్ నాటికే ఈ ప్లాంట్ అందుబాటులోకి రావాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడ పరిశ్రమల అవసరం ఉంటే అక్కడ ఎలాంటి భేషజాలు లేకుండా ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. సిద్దిపేట ప్రాంతానికి బయో గ్యాస్ ప్లాంట్ రావడం పట్ల మాజీ మంత్రి హరీష్ రావు సంతోషం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీళ్లు సమృద్ధిగా అందుబాటులోకి రావడం వల్లే ఈ ప్రాంతానికి కంపెనీలు తరలివస్తున్నాయని ఆయన గుర్తు చేశారు. ఈ ప్లాంట్ వల్ల రైతులకు రెట్టింపు లాభం చేకూరుతుందని, వరి ధాన్యంతో పాటు వరి గడ్డిని అమ్మడం ద్వారా కూడా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. బయో ఫ్యూయల్స్ అందుబాటులోకి వస్తే యుద్ధాలు సంభవించినా దేశంలో గ్యాస్ కొరత ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. గడ్డితో గ్యాస్ తయారు చేయడం అద్భుతమైన ప్రక్రియ అని, ఇది ఇంధన కొరతను తీరుస్తుందని అన్నారు. తెలుగు రాష్ట్రాలైన ఆంధ్ర, తెలంగాణ వారు సోదరభావంతో మెలగాలని, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఏపీ పారిశ్రామికవేత్తలకు అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అదే విధంగా తెలంగాణ వారు పెట్టుబడులు పెట్టేందుకు అమరావతిలో కూడా అవకాశాలు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్మిస్తున్న 'ఫ్యూచర్ సిటీ'లో పారిశ్రామికవేత్తలకు అపారమైన అవకాశాలు లభిస్తాయని ఆయన పేర్కొన్నారు.

# బీసీ హక్కుల కోసం మంగళగిరిలో మహా పోరాటం..

(మొదటి పేజీ తరువాయి)

బీసీ సామాజిక వర్గాల సమగ్ర అభ్యున్నతే ధ్యేయంగా భారత చైతన్య యువజన (బీసీవై) పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్ మంగళగిరిలో ఆమరణ నిరాహార దీక్షకు శ్రీకారం చుట్టారు. మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయ ఆవరణలో ప్రారంభమైన ఈ 'ధర్మ దీక్ష'కు రాష్ట్రవ్యాప్తంగా వివిధ బీసీ సంఘాల నాయకులు, మేధావులు పెద్ద సంఖ్యలో హాజరై తమ సంఘీభావాన్ని ప్రకటించారు. గతంలో నిర్వహించిన "బీసీ సింహగర్జన" సభలో ఐదు కీలక డిమాండ్లను ప్రస్తావించిన రామచంద్ర యాదవ్, వాటిపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే ఈ నిరసన బాట పట్టినట్లు స్పష్టం చేశారు. అణగారిన వర్గాల హక్కుల కోసం రాజీలేని పోరాటం చేస్తానని, బీసీల సమస్యల పరిష్కారం అయ్యే వరకు వెనక్కి తగ్గేది లేదని ఆయన ఈ సందర్భంగా భీష్మించుకున్నారు. రామచంద్ర యాదవ్ చేపట్టిన ఈ పోరాటానికి జాతీయ స్థాయిలోనూ భారీ మద్దతు లభించింది. ఓబీసీ రిజర్వేషన్ల కోసం చారిత్రాత్మక పోరాటం చేసిన బీపీ మండల్ మనుమడు డా. సూరజ్ మండల్ స్వయంగా హాజరై ఈ దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆయనతో పాటు జ్యోతిబా పూలే మనుమరాలు డా. ఎస్. పూలే కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని రామచంద్ర యాదవ్ చేస్తున్న పోరాటాన్ని అభినందించారు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి రాజ్యాధికారాన్ని సాధించినప్పుడే సామాజిక సమన్యాయం జరుగుతుందని, అణగారిన వర్గాల గొంతుకగా నిలుస్తున్న ఈ దీక్షకు తాము ఎల్లవేళలా అండగా ఉంటామని వారు వ్యాఖ్యానించారు. బీసీల చైతన్యమే లక్ష్యంగా సాగుతున్న ఈ దీక్ష ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేపుతోంది.

# హార్మ్యూజ్‌ను దిగ్బంధించండి

జలసంధికి తెలుగుసాహిత్యంలో సముచితమైన స్థానం లభించింది. శ్రీకృష్ణదేవరాయలు, శ్రీనాథ కవిసార్వభౌముడు తమ సాహిత్యంలో ఈ జలసంధిని 'హుురుమాంజి'గా అభివర్ణించారు. హుురుమాంజి జులుసంధి నుంచే అనేక రకాల వ్యాుపారాలు కొనసాగినట్లు శ్రీనాథుడు 'హరవిలాసం'లో ప్రస్తావించారు. తిప్పయ్యశెట్టి అనే వ్యాపారి హురుమాంజి నుంచి అనేక రకాల విలువైన వస్తువులను తెచ్చి విక్రయించేవాడని ప్రస్తావించాడు. ఖర్జూర, బాుదం, వాల్‌నట్స్ వంటి ఎండుఫలాలు అక్కడినుంచి దిగుమతి అయ్యేవని ఆ గ్రంథంలో పేర్కొునున్నారు. మరోవైపు మేలైన గుర్రాలు 'హురుమాంజి' నుంచి తెప్పించినట్లు శ్రీకృష్ణదేవరాయులు తన 'ఆముక్తమాల్యద'లో చెప్పారు. 'విజయనగర సామ్రాజ్యానికి సైనిక శక్తి చాలా ముఖ్యం, అందులోనూ గుర్రపు దళం ఎంతో కీలకం. అరేబియా, పర్షియా దేశాల్లోని 'హురుమాజి' రేవు నుంచి వచ్చే ఉత్తమ జాతి గుర్రాలను వెనుకాడకుండా ఎక్కువ ధర ఇచ్చి అయినా సరే కొనుగోలు చేయాులి' అని ఆముక్తమాల్యదలో ప్రస్తావించారు. ఆ హురుమాంజియే ఇప్పటి హార్మ్యూజ్ జలసంధి అని చరిత్రకారులు పేర్కొంటున్నారు. కాకతీయుల కాలంలో, ఆ తరువాత రాయలకాలంలో హురుమాంజి నుంచి మోటుపల్లి, మచిలీపట్నం ఓడరేవులకు సరుకులు రవాణా అయ్యేవి. ఈ ఒక్క జలసంధి మాత్రమే కాదు. పర్షియన్ సంస్కృతిని ప్రతిబింబించే అనేక పదాలు 15వ శతాబ్దం నుంచే తెలుగు సాహిత్యంలో కనిపిస్తాయని ప్రముఖ రచయిత వసుధేంద్ర తెలిపారు .'గ్రీస్, పర్షియన్ రెండూ అత్యంత ప్రాచీనమైన నాగరికతలే అయినా పర్షియన్ సంస్కృతి మాత్రమే అనేక దేశాలకు విస్తరించింది' అని చెప్పారు. బిర్యానీలు, రకరకాల మాంసాహార వంటకాలు, డబల్‌కామీటా, బాదుషా, జిలేబీ వంటి మిఠాయిలు కూడా అక్కడి నుంచి దిగమతి అయి మన ఆహారపు అలవాట్లలో భాగమయ్యాయి. 'ఇరాన్ సంస్కృతి అప్పటి రాుజులను బాుగా ప్రభాువితం చేసింది. ఆ నాటి రాచురిక వ్యవస్థను రాయలకాలంలో అనుకరించారు. అందుకే పర్షియాకు చెందిన అనేక పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలను సంస్కృతంలో ప్రస్తుతించారు' అని వసుధేంద్ర వివరించారు. ఈ క్రమంలో 'అమీర్'ను ఇక్కడ 'అమరనాయకుడు' అని, 'సుల్తాన్' అనే పదానికి సమానమైన అర్థాన్నిచ్చేవిధంగా 'సురత్రానా' అనే పదాన్ని వాడుకలోకి తెచ్చినట్లు పేర్కొన్నారు. శ్రీకృష్ణదేవరాయల కాలంలో రెండు వైపులా రాకపోకలు విస్తృతంగా కొనసాగాయి. చాలామంది వ్యాపారులు పర్షియా నుంచి వచ్చి ఇక్కడ స్థిరపడ్డారు.



# మహిషాసురుడి కథ కరావళి

కన్నడ హీరో ప్రజ్వల్ దేవరాజ్ నటించిన తాజా చిత్రం 'కరావళి'. స్వీయ నిర్మాణ దర్శకత్వంలో గురుదత్త గనిన తెరకెక్కించారు. త్వరలో విడుదలకానుంది. సోమవారం ఫస్ట్‌లుక్ ప్రోమోను విడుదల చేశారు. ఓ వైపు గేదె ప్రసవం, మరోవైపు హీరో జననం..ఈ రెండింటికి ఏదో సంబంధం ఉన్నట్లు చూపించడం..చివరకు హీరో మహిషాసురుడిగా మారినట్లు చూపించడం ఉత్కంఠను పంచింది. దర్శకుడు చిత్ర విశేషాలు తెలియజేస్తూ 'కరావళి అనే గ్రామంలో జరిగే కథ ఇది. మన భాష, సంస్కృతి మూలాల్లోంచి కథను తీసుకున్నాం. విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచుతాయి. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తాం' అన్నారు. ఈ చిత్రానికి కెమెరా: అభిమన్యు సదానందన్, సంగీతం: సచిన్ బస్రూర్.

# గేమ్‌ఛేంజర్ వచ్చేది అప్పుడే?



రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' విషయంలో కొత్త అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమా ఎప్పుడు విడుదల అవుతుందా? అని ఆశగా ఎదురుచూస్తున్న అభిమానులకు ఇది నిజంగా చల్లని వార్తే. వచ్చే ఏడాది సమ్మర్‌లోపు ఈ చిత్రం షూటింగ్‌ను ముగించనున్నట్టు సమాచారం. దాదాపు 90శాతం ఇప్పటికే చిత్రీకరణ పూర్తయింది. ఇదిలావుంటే.. శంకర్ దర్శకత్వంలోనే కమల్‌హాసన్ నటిస్తున్న 'భారతీయుడు 2' కూడా పోస్ట్‌ప్రొడక్షన్ దశలో ఉంది. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదల చేయడానికి నిర్మాతలు సన్నాహాలు చేస్తున్నారు. దీన్నిబట్టి ఒక రెండునెలలు అటుఇటుగా రెండు సినిమాలూ విడుదలయ్యే అవకాశం ఉందని సినీవర్గాల సమాచారం. ఇక రామ్‌చరణ్ 'గేమ్‌ఛేంజర్' సినిమా విషయానికొస్తే, సమకాలీన రాజకీయాలను ప్రశ్నిస్తూ, వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ శంకర్ తెరకెక్కిస్తున్న విప్లవాత్మక చిత్రంగా 'గేమ్‌ఛేంజర్'ని చెప్పొచ్చు. ఇందులో రామ్‌చరణ్ తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కైరా అద్వానీ, అంజలీ కథానాయికలు. ఇంకా శ్రీకాంత్, ఎస్.జె.సూర్య, సునీల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.



# పద్దెనిమిదేళ్ల విరామం తర్వాత

త్రిష అందంగా ఉంటుంది. తెరపై ఆమె యాటిడ్యూడ్ మళ్లీ మళ్లీ చూడాలనిపించేలా ఉంటుంది. ఆ నవ్వు విప్పారిన పొద్దుతిరుగుడుపువ్వులా ఉంటుంది. మొన్నామధ్య వచ్చిన మణిరత్నం 'పొన్నియన్ సెల్వన్'లో చాలామంది హీరోయిన్లున్నా, అందంలో అందరికంటే ఒకమార్కు ఎక్కువ త్రిషకే పడిందని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు. అందుకే.. నేటికీ పెద్దపెద్ద సినిమాలు ఈ అందాన్నే వరిస్తున్నాయి. ఇటీవలే తమిళ విజయ్‌కి జోడీగా ఆమె నటించిన 'లియో' సినిమా విడుదలై మంచి వసూళ్లే రాబట్టింది. త్వరలో మరో భారీ సినిమాలో నటించనుంది త్రిష. అది కూడా తెలుగు సినిమా. అందునా మెగాస్టార్ సినిమా. అవును.. చిరంజీవి హీరోగా మల్లిడి వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'లో త్రిష ప్రధాన కథానాయికగా ఎంపికైంది. అనుష్క, నయనతార, ఐశ్వర్యరాయ్ ఇలా చాలామంది హీరోయిన్ల పేర్లు ఈ పాత్ర విషయంలో వినిపించాయి. చివరకు త్రిష ఖరారైంది. 18ఏళ్ల క్రితం చిరంజీవితో 'స్టాలిన్' సినిమాలో నటించింది త్రిష. మళ్లీ ఇన్నాళ్లకు మెగాస్టార్‌తో జతకట్టనుంది. మెగా అభిమానులకు ఇది నిజంగా శుభవార్తే.



# బాలీవుడ్‌లో సత్తా చూపిస్తా

అగ్ర కథానాయిక కీర్తి సురేష్ ఏ పాత్రలోనైనా చక్కగా ఒదిగిపోతుంది. వాణిజ్య చిత్రాలతో పాటు మహిళా ప్రధాన కథాంశాల్లో కూడా తనదైన నటనతో మెప్పిస్తుంది. ఈ ఏడాది విడుదలైన 'దసరా' చిత్రంలో వెన్నెలగా అద్భుతాభినయంతో మెప్పించింది. తాజాగా ఈ భామ బాలీవుడ్‌లో అరంగేట్రం చేస్తూ నటిస్తున్న వెబ్ సిరీస్ 'అక్క'. పీరియాడిక్ థ్రిల్లర్ కథాంశంతో తెరకెక్కనున్న ఈ సిరీస్‌ను బాలీవుడ్ అగ్ర నిర్మాణ సంస్థ యష్‌రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్నది. ధర్మరాజ్ శెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సిరీస్‌లో రాధికా ఆప్టేతో కలిసి నటించనుంది కీర్తి సురేష్. త్వరలో సెట్స్‌పైకి వెళ్లనుంది. ప్రస్తుతం ఈ సిరీస్ తాలూకు రిహార్సల్స్ ముంబయిలో జరుగుతున్నాయి. సోమవారం ముంబయిలో అడుగుపెట్టిన కీర్తి సురేష్ తన తొలి బాలీవుడ్ వెబ్ సిరీస్ గురించి ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పింది. బాలీవుడ్‌లో తన ప్రయాణం ఈ సిరీస్‌తో మొదలుకావడం ఆనందంగా ఉందని, తాను పోషించిన పాత్ర కూడా పూర్తి కొత్తదనంతో ఉంటుందని కీర్తి సురేష్ పేర్కొంది. నెట్‌ఫ్లిక్స్‌లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుంది. కీర్తి సురేష్ ప్రస్తుతం తమిళంలో సైరన్, రఘుతాథ, రివాల్వర్ రాణి, కన్నివేడి వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

## వైమానిక వీరుని కథ

వైమానిక వీరుల పరాక్రమాలను, విధి నిర్వహణలో వారు ఎదుర్కొన్న సవాళ్లను ఆవిష్కరిస్తూ తెరకెక్కిస్తున్న చిత్రం 'ఆపరేషన్ వాలైంటైన్'. తెలుగు, హిందీ భాషల్లో రూపొందిస్తున్న ఈ చిత్రానికి శక్తిప్రతాప్ సింగ్ దర్శకుడు. మానుషి చిల్లార్ కథానాయిక. సందీప్ ముద్దా నిర్మాత. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 16న విడుదల చేయబోతున్నారు. త్వరలో టీజర్ రిలీజ్ కానుంది. దర్శకుడు మాట్లాడుతూ ' ఈ సినిమాలో వరుణ్‌తేజ్ ఎయిర్ పైలట్‌గా కనిపిస్తాడు. రాడార్ ఆఫీసర్ పాత్రలో కథానాయిక మానుషి చిల్లార్ నటిస్తున్నది. ఎయిర్‌ఫోర్స్ నేపథ్యంలో వస్తున్న తొలి తెలుగు చిత్రమిది. దేశం ఎదుర్కొన్న అతిపెద్ద వైమానిక దాడుల నేపథ్యంలో యదార్థ సంఘటనల స్ఫూర్తితో ఈ సినిమాను తెరకెక్కించాం. దేశభక్తి ప్రధానంగా ఆకట్టుకుంటుంది. 'మేజర్' వంటి విజయం తర్వాత సోనీ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం తప్పకుండా ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంటుందనే నమ్మకం ఉంది' అని చిత్రబృందం పేర్కొంది.

